RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 87 | పేజీలు : 4 | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



భారతదేశపు తొలి ఎల్ఎన్‌జీ ఆధారిత రైలు సేవలు ప్రారంభం



ఎన్నికల 'మ్యాచ్ ఫిక్సింగ్'.. ప్రధాని మోదీ రాజీనామా చేయాలి

- ఎన్నికల ప్రక్రియలో 'మ్యాచ్ ఫిక్సింగ్' జరుగుతోందని కాంగ్రెస్ ఆరోపణ
- ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామాకు డిమాండ్
- 13.30 కోట్ల ఓట్లను తొలగించారని, వాటిని పునరుద్ధరించాలని తీర్మానం
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని పట్టు
- పార్లమెంటు, కోర్టులు, వీధుల్లో పోరాడతామని కాంగ్రెస్ ప్రకటన

చంద్రబాబు విజన్, మోదీ సహకారంతో

గ్రామీణ ప్రగతి పరుగులు పెడుతోంది

- 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- రూ.1.30 లక్షల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడతామన్న పవన్
- గత ప్రభుత్వంతో పోలిస్తే పది రెట్ల వేగంతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడి
- రూ.11,085 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు, మినీ గోకులాలు, పండ్ల తోటల నిర్మాణం
- అభివృద్ధి పనుల నాణ్యతను ప్రజలే పర్యవేక్షించాలని పిలుపు



అమరావతి

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో చేపట్టిన 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో మంగళవారం లాంఛనంగా ప్రారంభమైంది. రామాపురంలో జరిగిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. రాబోయే సంవత్సరాల్లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాల ద్వారా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రూ.1.30 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా గత వైసీపీ - మిగతా3లో

పల్లె పండుగ 3.0 ప్రారంభం..

గ్రామాలకు రూ.11,085 కోట్లు



- ఉదయగిరిలో 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.1,185 కోట్లు కేటాయించినట్లు ప్రకటన
- గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనతో తమ రెండేళ్ల పాలనను పోల్చిన ముఖ్యమంత్రి
- వెలిగొండ ఫేజ్-2 పూర్తితో పాటు ఉదయగిరి ప్రాంతానికి పలు ప్రాజెక్టులు మంజూరు
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ఎన్డీయే ప్రభుత్వ మంత్రమని స్పష్టీకరణ

అమరావతి

రాష్ట్రంలోని పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'పల్లె పండుగ-3' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.11,085 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "2024 ఎన్నికల్లో ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. మీరు వేసిన ఒక్క ఓటు కూడా వృథా కాలేదు. సంక్షేమం, అభివృద్ధి, - మిగతా3లో



సైబర్ స్టాకింగ్ పెరిగింది

- మహిళలు అప్రమత్తంగా ఉండాలి: ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్
- సాంకేతికత వాడకంతో సైబర్ స్టాకింగ్ పెరిగిందన్న ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్
- ఆన్‌లైన్ వేధింపులకు గురైతే కుటుంబసభ్యులకు చెప్పాలని మహిళలకు సూచన
- హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 112, 1930 గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి

వైసీపీ నేత కాకుమాను కుటుంబానికి జగన్ పరామర్శ



- ఇటీవల కన్నుమూసిన వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్
- ఒంగోలులో కాకుమాను నివాసానికి వెళ్లిన జగన్
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా

నాతో పెట్టుకుంటే ఆధారాలు బయటపెడతా



- కేటీఆర్‌కు కవిత స్ట్రాంగ్ వార్నింగ్
- కేటీఆర్ వ్యాఖ్యలపై టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆగ్రహం
- కేసీఆర్‌పై పార్టీ వైఫల్యాలు నెడుతున్నారంటూ విమర్శలు
- కేటీఆర్ తీరు పార్టీ వ్యతిరేకం కాదా అంటూ నిలదీత
- ఫామ్‌హౌస్‌లు, క్విడ్ ప్రో కోపై ఆరోపణలు
- రైతు, మహిళ పట్ల వ్యాఖ్యలపై కేటీఆర్‌పై విమర్శలు

హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ వైఫల్యాలను, చేతగానితనాన్ని కేసీఆర్‌పై నెట్టడం ఏంటని ప్రశ్నించారు. గుంటనక్క మైండ్‌గేమ్‌లో పడి పార్టీ అధినేతనే తప్పుబడుతున్నారని మండిపడ్డారు. తనతో పెట్టుకోవద్దని, నిర్దిష్టమైన ఆధారాలతో అన్ని విషయాలు బయటపెడతానని హెచ్చరించారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే సీఎం అని కేసీఆర్ చెప్పడం వల్లే సమస్యలు తమ వరకు రాలేదని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్లు పార్టీ వైఫల్యాలను కేసీఆర్‌పై మోపుతున్నారని విమర్శించారు. ఇలా చేస్తూ బీఆర్ఎస్‌కు గోతులు - మిగతా3లో



దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్న పొన్నం
- ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవించడం మన సంస్కృతి అని వ్యాఖ్య
- ఆలయాల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టీకరణ

కాంగ్రెస్ వ్యూహాత్మక అడుగులు

- మూడేళ్ల తర్వాత హైదరాబాద్‌లో సీన్ ఛేంజ్..
- హైదరాబాద్ సిటీలో అడుగుజాడ లేదు.
- వెతికిచూసినా కాంగ్రెస్ నీడ కనిపించలేదు
- ఇది మూడేళ్ల కిందటి ముచ్చట
- సీన్ కట్ చేస్తే...మహానగరంలో రెండు అసెంబ్లీ సీట్లు గెలిచి కాలర్ ఎగరేస్తోంది కాంగ్రెస్ పార్టీ
- ముచ్చటగా మూడో సీటు కూడా గెలుస్తామని తొడ కొడుతోంది అధికార పార్టీ
- రాబోయే గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలనాటికి హైదరాబాద్‌లో బలం పుంజుకునే స్ట్రాటజీతో, కాంగ్రెస్ ఇలా వ్యూహాత్మకంగా అడుగులు



హైదరాబాద్

2023 చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుభి మోగించి అధికారంలోకి వచ్చింది. రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీచింది. మూడు రంగుల జెండా రెపరెపలాడింది. అయితే తెలంగాణకు తలమానికమైన హైదరాబాద్ మహానగరంలో ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలవలేకపోయింది అధికార కాంగ్రెస్. ఓల్డ్ సిటీ వదిలేస్తే, సిటీలోని సీట్లన్నింటిని ఒక్కటి మినహాయించి గులాబీ పార్టీ కైవసం చేసుకుంది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా గులాబీ పార్టీ తరఫున గద్వాల విజయలక్ష్మి ఎంపికయ్యారు. నగరంలోని - మిగతా3లో

మేం ట్యాంపరింగ్ చేస్తే 400 సీట్లు వచ్చేవి

ఓట్ల ట్యాంపరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్‌కు బీజేపీ కౌంటర్

రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించాలని డిమాండ్

సోనియా గాంధీ ఓటుపై రాహుల్ సమాధానం చెప్పాలన్న అరవింద్

మంగళవారం 29 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

గ్రామీణ ప్రతిభకు ఆర్డీటీ భరోసా

తాడిపత్రిలో క్రికెట్ టాలెంట్ హంట్ కు విశేష స్పందన

జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రశంసలు



ఉద్యాన పంటల్లో ....

ఫ్రూట్ బౌల్‌గా మనకే పేరు..!!

రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వర్క్‌షాప్

.....శ్రీ సత్యసాయి జిల్లాను మరింత ప్రగతిపథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యం

....రూ. 1,00,000 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో రైతులకు భారీ ఊరట

ఎల్‌నినో' ప్రభావం దృష్ట్యా టార్గెట్‌తో నిమిత్తం లేకుండా ఫామ్ పాండ్స్, వీడ్ మ్యాట్ సౌకర్యాలు

.....ఆంధ్రప్రదేశ్ 'ఫ్రూట్ బౌల్' గా మన జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్దాం

.....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



కొత్తచెరువు,సెప్టెంబర్, 29: సీమ వార్త సాయంత్రం.

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన "రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్" పై ప్రత్యేక అవగాహన వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాయల సీమ ప్రాంతం ఉద్యాన పంటలకు ప్రసిద్ధి చెందిందని, అందులోనూ శ్రీ సత్యసాయి జిల్లా వివిధ రకాల తోటపంటల సాగులో అగ్రగామిగా నిలుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే "ఫ్రూట్ బౌల్" గా గుర్తింపు పొందిందని గౌరవ జిల్లా కలెక్టర్ కొనియాడారు. రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 1,00,000 కోట్లు (లక్ష కోట్లు) అని కలెక్టర్ తెలిపారు. - మిగతా3లో



మీ రాజారెడ్డి పై దాడి.. మీ గొడ్డలి పార్టీ ఇదే కదా..!!

వైసిపి ఫెస్ బుక్ లో రాజారెడ్డి పై దాడి చేసింది టిడిపి గూండాలు అంటూ ప్రచారం పై ఫైర్.

.... మీ పార్టీ నేతపై మీ వల్లే దాడి చేస్తే... మాపై నిందలా.

.... వైసిపి ప్రచారంపై తీవ్రంగా ఖండించిన గోరంట్ల టిడిపి మండల శాఖ.

..... పాల్గొన్న మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్.



గోరంట్ల సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంత్రం.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక గొడ్డలి పార్టీ అని సొంత నేతలు పైనే దాడులు చేసే పార్టీ అని దాన్ని కప్పిపుచ్చుకునేందుకు తెలుగుదేశం పార్టీ నేతలపై బురద చల్లుతారని గోరంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీషియల్ ఫేస్‌బుక్లో సత్య సాయి జిల్లా పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు గోరంట్ల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి పై గత రెండు రోజుల క్రితం సొంత పార్టీ నాయకులు దాడి చేస్తే వాటిని కప్పిపుచ్చుకునేందుకు వైసిపి ఆఫ్షల్ ఫేస్‌బుక్లో - మిగతా3లో



న్యాయ వ్యవస్థ.... సమాజానికి శ్వాస లాంటిది..!!

.....విజయనగర లా కాలేజ్‌లో "యువత భవితకు భరోసా" కార్యక్రమం నిర్వహణ.

.....పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.



అనంతపురం, సెప్టెంబర్ 29 :సీమ వార్త సాయంత్రం.

అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డు వద్ద ఉన్న విజయనగర లా కాలేజ్‌లో నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, లా విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ న్యాయ విద్య అనేది కేవలం ఒక వృత్తికి సంబంధించిన విద్య మాత్రమే కాదని, సమాజంలో న్యాయం, ధర్మం, రాజ్యాంగ విలువలను కాపాడే బాధ్యతను ప్రతి న్యాయ విద్యార్థికి అందించే గొప్ప విద్య అని అన్నారు. ముఖ్యమంత్రి - మిగతా3లో



డ్రగ్స్ పై పోరు కై .... ఆపరేషన్ త్రిశూల్..!!

.....శ్రీ సత్యసాయి జిల్లాను మాదకద్రవ్య రహితంగా మార్చడమే లక్ష్యం

....డ్రగ్స్ నివారణకు సమగ్ర కార్యాచరణ

....ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి


.....డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు మౌనం వీడండి 1972కు కాల్ చేయండి

...ఆపరేషన్ త్రిశూల్' పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

.....జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 29: సీమ వార్త సాయంత్రం.

జిల్లాను మాదకద్రవ్య రహిత (డ్రగ్ ఫ్రీ) జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు మాదకద్రవ్యాల నివారణ, అవగాహన, సమన్వయ చర్యలపై నిర్వహించిన ఈగల్ కార్యాచరణ సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూజిల్లాలో డ్రగ్స్ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ తన వంతు బాధ్యత వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో యువత డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఈగల్ విభాగానికి చెందిన 1972 టోల్ ఫ్రీ నంబర్ ను ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా బ్యానర్లు, కరపత్రాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రచారం చేయాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ సమాచారాన్ని గోప్యంగా అందించేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ త్రిశూల్' ద్వారా మాదకద్రవ్యాల విక్రయదారులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. డ్రగ్స్ రవాణా, మహిళలపై నేరాలు, రహదారి భద్రత (రోడ్ సేఫ్టీ) - మిగతా3లో



సీమ వార్త సాయంకాలం

మంగళవారం 29 సెప్టెంబర్ 2026

ఎఫ్ ఏ 2 పరీక్షలు వాయిదా వేయండి

.....రాష్ట్ర ప్రభుత్వానికి రూట విజ్ఞప్తి

గోరంట్ల సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంత్రం.



రాష్ట్రం లోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎఫ్ ఏ 2 పరీక్షలు అక్టోబర్ 5 నుండి 8 వరకు జరుగనున్నాయనీ, వెను వెంటనే ఉపాధ్యాయుల అర్హత పరీక్ష (టెట్) పరీక్షలు అక్టోబర్ 11 నుండి ప్రారంభం కానున్నాయని దీంతో ఉపాధ్యాయులు , ప్రధానోపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని రూట రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే. ఫైరోజ్ అహ్మద్ ప్రకటన లో తెలిపారు.గత నెలలో జరిగిన టెట్ పరీక్షకు దృష్టి లో పెట్టుకొని ప్రభుత్వం ఎఫ్ ఏ-1 పరీక్షలు వాయిదా వేయడం ద్వారా ఉపాధ్యాయులు ప్రశాంతంగా టెట్ పరీక్షలు వ్రాసి మంచి ఉత్తీర్ణత సాధించారనీ గుర్తు చేశారు.దసరా సెలవుల అనంతరం విద్యార్థులకు ఎఫ్ ఏ 2 నిర్వహిస్తే పిల్లలు సెలవు రోజుల్లో సిలబస్ పూర్తి గా రివిజన్ చేసుకొని పరీక్షలు బాగా సన్నద్ధం అవుతారని తెలిపారు. దీంతో ఇటు టెట్ వ్రాసే ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు , అటు విద్యార్థులకు మేలు జరుగుతుందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చెవిలో పూలతో...

గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన.

.....14వ రోజు సహాయ నిరాకరణ ఉద్యమం

.... గోరంట్ల మండలం వీఆర్ఏల వినూత్న నిరసన



గోరంట్ల సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కొనసాగిస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమంలో 14వ రోజు వినూత్నంగా నిరసన తెలిపారు.చెవిలో పూలు పెట్టుకుని ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదనే నిరసనను తెలియజేస్తూ, తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.వీఆర్ఏల ప్రధాన డిమాండ్లు వీఆర్ఏలకు తగిన పే స్కేలు / వేతన విధానం అమలు చేయాలి.జి.ఓ. నెం.480 ప్రకారం అర్హత కలిగిన వీఆర్ఏలందరికీ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానంలో వీఆర్వో లుగా పదోన్నతులు కల్పించాలి. దీర్ఘకాలంగా నామినీ ప్రాతిపదికన పనిచేస్తున్న అర్హులైన నామినీలను వీఆర్ఏలుగా నియమించాలి. ప్రస్తుతం ఉన్న 30% ప్రమోషన్ కోటాను 70%కు పెంచాలి.విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులైన సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పెరిగిన డి.ఏ.ను వీఆర్ఏలకు కూడా వర్తింప జేయాలి.వీఆర్ఏలు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య బీమా / హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలి. వీఆర్ఏల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి, వీఆర్ఏల ప్రధాన సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని గోరంట్ల మండల వీఆర్ఏలు కోరుతున్నారు.

డ్రగ్స్ పై పోరు కై .... ఆపరేషన్ త్రిశూల్..!!



-మొదటిపేజీ తరువాయి

వంటి అంశాలపై రాజీ లేని పోరాటం సాగిస్తున్నట్లు తెలిపారు. అదనంగా, జిల్లాలోని డీ-అడిక్షన్ సెంటర్‌ల ద్వారా చికిత్స పొంది సాధారణ జీవితంలోకి అడుగుపెట్టిన యువకుల వివరాలను అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి వృత్తుల్లో ఉన్నారు, వారి ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలపై ఈగల్ సిబ్బందితో చర్చించి, తగిన సూచనలు చేశారు. పునరావాసం పొందిన యువకులు మళ్లీ డ్రగ్స్ బారిన పడకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సమీక్షా సమావేశం అనంతరం, జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి మరియు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'ఆపరేషన్ త్రిశూల్' ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కలెక్టరేట్ వేదికగా ఆవిష్కరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఈగల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థ....సమాజానికి శ్వాస లాంటిది..!!

-మొదటిపేజీ తరువాయి

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్య, ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గౌరవ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేలా సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుసంధానం వంటి అంశాలకు ప్రాధాన్యత లభిస్తోందని, యువతలో ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన అవకాశాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని, న్యాయ రంగంలో వృత్తిపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయం అందించడంలో, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. వివిధ కేస్ స్టడీల ద్వారా న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని, తప్పు చేసిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయడంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ కళాశాల నుంచి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు ఉండటం అభినందనీయం. జూనియర్ న్యాయవాదులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, విద్యార్థులను న్యాయ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రచారి, సీనియర్ అడ్వకేట్ నరసింహులు, సీనియర్ లెక్చరర్ హరి, అధ్యాపకులు మరియు లా విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రతిభకు ఆర్డీటీ భరోసా

తాడిపత్రి, సెప్టెంబర్ 29 సాయంత్రం (సీమ వార్త): గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడంలో ఆర్డీటీ కృషి అభినందనీయమని తాడిపత్రి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. తాడిపత్రి జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో సోమవారం నిర్వహించిన రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 15, 18 ఏళ్లలోపు విభాగంలో సుమారు 310 మంది బాలబాలికలు ఈ టాలెంట్ హంట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్రీడారంగంలో ఆర్డీటీ వ్యవస్థాపకులు మోంచో ఫెర్రర్ ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని, వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ జారీ చేయడం హర్షణీయమన్నారు. ఆర్డీటీ క్రికెట్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ... తాడిపత్రి అభివృద్ధిలో జేసీ బ్రదర్స్ సహకారం మరువలేనిదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించేందుకే ఈ టాలెంట్ హంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెలెక్టర్లు నరేంద్ర, విజయ్ రాజ్, అహ్మద్ రఫీ, ప్రశాంత్ రెడ్డి, తాడిపత్రి ఇంచార్జి కృష్ణారెడ్డి, సీనియర్ క్రీడాకారులు సుధీర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వినయ్, కందన్, జూనియర్ హాజీ, కుళ్లాయప్ప, హాజీ తదితరులు పాల్గొన్నారు.

మీ రాజారెడ్డి పై దాడి.. మీ గొడ్డలి పార్టీ ఇదే కదా..!!

-మొదటిపేజీ తరువాయి

టిడిపి గూండాలు దాడి చేసినట్లుగా సోషల్ మీడియాలో పెట్టారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ పేర్కొన్నారు.గోరంట్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వైసిపి ఫేక్ ప్రచారంపై ఖండించారు.మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి జిల్లా కార్యదర్శి నరేష్ టిడిపి సీనియర్ నాయకులు నాగే నాయక్ లు మాట్లాడుతూ ఇటీవల వైసీపీ నేత రాజారెడ్డి తన అనుచరులతో గోవాకు వెళ్లి అక్కడి నుంచి తిరిగి వస్తున్న సమయంలో కారు ప్రమాదం జరిగి అందులో ఒక వైసీపీ కార్యకర్త మృతి చెందిన సంఘటన తెలిసిందే. అయితే మృతి చెందిన మృతి చెందిన వ్యక్తి బంధువులు కచ్చ కట్టి గత రెండు రోజుల క్రితం ఐదు మంది వైసీపీ కార్యకర్తల టీం గోరంట్లలో రాజారెడ్డి పై దాడి చేసిన సంఘటన స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ తెలుసు అన్నారు. అయితే ఈ నేపథ్యంలో సొంత పార్టీ నేతను కోల్పోయామని బాధపడాల్సింది పోయి సొంత పార్టీ నేతలే రాజారెడ్డి పై దాడి చేసినప్పుడు సరిదిద్దుకోలేక తెలుగుదేశం పార్టీపై నెపం మోపే విధంగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారానికి నాంది పలికారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, గిరిధర్ గౌడ్, నిమ్మల శ్రీధర్, జయరాం, రఘునాథ్ రెడ్డి, కురవ మహేంద్ర, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, ఆగిశం నాగరాజు,వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, పసుపులేటి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి యాదవ్, బూదిలి లక్ష్మీపతి, రోహిత్, సుభహన్, శ్రీశైలం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల్లో ....ఫ్రూట్ బౌల్ గా మనకే పేరు..!!

-మొదటిపేజీ తరువాయి

రూ. 40,000 కోట్లు -- ప్రభుత్వ వాటారూ. 60,000 కోట్లు -- ప్రైవేట్ భాగస్వామ్య / రైతుల వాటా ఈ బృహత్తర పథకాన్ని జిల్లాలోని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం నెలకొన్న 'ఎల్ నినో' వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, నీటి నిల్వ మరియు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీడ్ మ్యాట్ మరియు ఫారం పాండ్స్ ప్రాముఖ్యతను రైతులకు వివరించాలి.జిల్లాలో ఎలాంటి టార్గెట్లతో నిమిత్తం లేకుండా అర్హులైన ప్రతి రైతుకూ ఈ పథకాలను విస్తృతంగా అమలు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వర్క్‌షాప్‌లో జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, జిల్లా ఉద్యాన అధికారి జయకుమార్ బాబు, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి దేవానంద్, జిల్లా డాట్ సెంటర్ అధికారి బాలాజీ నాయక్, అగ్రికల్చర్ కమిషనరేట్ స్పెషల్ ఆఫీసర్ మాధవి లత, కొత్తచెరువు మరియు బుక్కపట్నం మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు, పుట్టపర్తి ఉద్యాన అధికారి నవీన్ కుమార్, అలాగే కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

పల్లె పండుగ 3.0 ప్రారంభం..

గ్రామాలకు రూ.11,085 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

సుపరిపాలనతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాం. నా అనుభవం, పవన్ కల్యాణ్ గారి ఉత్సాహం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం" అని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు విధ్వంసానికి గురయ్యాయని, రోడ్లు గుంతలమయమై, వీధి దీపాలు వెలగని దుస్థితి ఉండేదని ఆయన విమర్శించారు.

గ్రామీణ రోడ్ల నిర్మాణంలో రికార్డు

'పల్లె పండుగ-3'లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15,500 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని సీఎం వివరించారు. మరో రూ.2,700 కోట్లతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు నిర్మిస్తామని, ప్రతి ఇంటి ముందూ బురద లేని రోడ్లు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల రోడ్లు వేస్తే, తమ ఎన్డీయే ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లు వేసి చరిత్ర సృష్టించిందని పోల్చి చెప్పారు. "అప్పుడు ఖర్చుపెట్టిన డబ్బులు దొంగల జేబుల్లోకి పోయాయి, ఇప్పుడు మేము ఖర్చుపెట్టే ప్రతి పైసా మీ ఊరిలో అభివృద్ధి రూపంలో కనిపిస్తోంది," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

పవన్ నాయకత్వంలో పంచాయతీరాజ్ అద్భుతం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ అద్భుతమైన మార్పులు తీసుకొచ్చిందని సీఎం ప్రశంసించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత 10,000 మందికి పదోన్నతులు కల్పించడం, నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,136 కోట్లు విడుదల చేయించడం వంటి విజయాలను ఆయన గుర్తుచేశారు. పంచాయతీరాజ్ శాఖకు 13 జాతీయ అవార్డులు రావడం పవన్ పనితీరుకు నిదర్శనమని కొనియాడారు.

ఉదయగిరికి వరాల జల్లు

ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి మంజూరు చేశారు. 65,000 ఎకరాలకు సాగునీరు అందించే పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులకు రూ.52.52 కోట్లు. 90,000 ఎకరాలకు సాగునీరు, 2.35 లక్షల మందికి తాగునీరు అందించే సోమశిల హైలెవల్ కెనాల్ ఫేజ్-1 భూసేకరణకు రూ.85 కోట్లు. రూ.3,876 కోట్ల పెట్టుబడితో 5,100 మందికి ఉద్యోగాలిచ్చే డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉదయగిరిని తీర్చిదిద్దేందుకు అవసరమైన క్లియరెన్సులు. కనిగిరిలోని 189 ఫ్లోరైడ్ గ్రామాల సమస్య పరిష్కారానికి రూ.100 కోట్లు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-2ను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.

సంక్షేమం, అభివృద్ధి మా మంత్రం

ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను నిలబెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రూ.4,000 పెన్షన్ వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులతో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో బయటకు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అభివృద్ధికి ఎవరైనా అడ్డువస్తే ఉపేక్షించేది లేదని, సుస్థిర ప్రభుత్వంతోనే నిరంతర అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సైబర్ స్టాకింగ్ పెరిగింది..

టెక్నాలజీ వినియోగం పెరగడంతో భౌతిక వేధింపుల (ఫిజికల్ స్టాకింగ్) కంటే సైబర్ స్టాకింగ్ (ఆన్ లైన్ వేధింపులు) కేసులు ఎక్కువయ్యాయని, ఆన్‌లైన్ వేధింపుల పట్ల మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ సూచించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ నిర్వహించిన 'స్టాకింగ్ నివారణ' అవగాహన సదస్సు

మడకశిరలో యువతకు ఉద్యోగ భరోసా.. జాబ్ మేళాతో కొత్త ఆశలు



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం పట్టణంలోని ప్రభుత్వ ఎస్ వై టి ఆర్ డిగ్రీ కళాశాలలో వివిధ ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వివిధ ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగ యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి వివిధ కంపెనీల మేనేజర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ , వివిధ కంపిని మేనేజర్ లు, పాల్గొన్నారు. కే ఐ ఎం ఎల్, ఎల్ఐసి, బెల్, ఫాస్కాన్, ఫైన్ టూల్, ఎల్ ఎం ఎస్, టాటా కన్స్ట్రక్షన్, కియా అనుబంధం సంస్థలు జాబ్ మేళాలో పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఉద్యోగాలకు ఎంపికైన యువతకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

చైర్మన్ వైస్ చైర్మన్లు ఏకగ్రీవం



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త పట్టణంలోని పెనుకొండ రోడ్డు నందు గల మండల ప్రౌఢమికోన్నత పాఠశాలలో మంగళవారం అనగా 29-9-2026 వ తేదీన జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలలో చైర్మన్గా గీతమ్మ, వైస్ చైర్మన్ గా బాబు , ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది .ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెడ్ ప్లస్ లో... రిబేట్ ధరకు బ్రాండెడ్ మందులు.

గోరంట్లలో నూతన బ్రాంచ్ ప్రారంభం.

రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన టిడిపి నేత నిమ్మల శ్రీధర్.

పసుపులేటి శ్రీనివాసులు సన్మానించిన బ్రాంచ్ నిర్వాహకులు.

ముఖ్య అతిథులుగా పాల్గొన్న... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ.







గోరంట్ల సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల ప్రజల సౌకర్యం నాణ్యమైన మందులు రిపీట్ ధరకు అందించే మెడ్ ప్లస్ నూతన ఫార్మసీ షో రూమ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, మెడ్ ప్లస్ ఏరియా మేనేజర్ పవన్ ఆహ్వానం మేరకు నిమ్మల శ్రీధర్ ఈ కార్యక్రమాలకు హాజరై ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కతరించి షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు మాట్లాడుతూ బ్రాండెడ్ కంపెనీలకు చెందిన నాణ్యమైన మందులు ప్రజలకు రిబేటు రూపంలో తక్కువ ధరకు లభిస్తాయని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ మేదర శ్రీనివాసులు, శ్రీశైలం శ్రీనివాసులు, మెడ్ ప్లస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
మంగళవారం 29 సెప్టెంబర్ 2026

కేజీబీవీ లో చైర్మన్ అభ్యర్థి ఎంపిక



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కరికెర కేజీబీవీ పాఠశాల లో జరిగిన ఎస్ ఎం సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని సంధ్యని. చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్ గా హరీష్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనాథ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు రవిశంకర్. చంద్రప్ప. యు నాగరాజు. నారాయణప్ప. కేజీబీవీ ప్రిన్సిపాల్ రమాదేవి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కేజీబీవీ పాఠశాల ఎస్ఎంసి ఎన్నిక



సోమందేపల్లి సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం మండల వ్యాప్తంగా మంగళవారం ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయి. ఈ క్రమంలో భాగంగా పాపిరెడ్డిపల్లి వద్ద కేజీబీవీ పాఠశాలలో మంగళవారం ఎస్ఎంసి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో కేజీబీవీ పాఠశాల చైర్మన్ గా మణి భగవంత్ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నీరుగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మంచి చదువు చెప్పి వారి బంగారు భవిష్యత్తు కు నాంది పలకాలని ప్రతి ఒక్క పాఠశాల కమిటీ చైర్మన్ వారి పాఠశాలల అభివృద్ధి కోసం పాటు పడాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధనలు చెప్పి వారికి మంచి నాణ్యమైన ఆహారం అందించాలని ప్రతి ఒక్కరు తమ పాఠశాలలో ఉన్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు నాయక్, కన్వీనర్ వెంకటేష్, పట్టణా అధ్యక్షులు వడ్డే సూరి, పట్టణా ఉపాధ్యక్షులు ఆకుల రమణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, అన్సర్ భాష, లవ్లీ సతీష్, మద్దిలేటి, జెసిబి శ్రీధర్ కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవం



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం మండల పరిధిలోని పాపసానిపల్లిలో మంగళవారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ రామకృష్ణ , వైస్ చైర్మన్ ప్రభావతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేశారు.

మండలములో చైర్మన్లు వైస్ చైర్మన్లు ఏకగ్రీవ ఎన్నిక



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో. ప్రాథమిక పాఠశాలలో. ఎస్సీ గురుకుల. కేజీబీవీ పాఠశాలలో. నూతనంగా ఎస్ఎంసి ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనా చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు కార్యవర్గ సభ్యులకు అందుకు సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేశారు.

దేవళం తండా పాఠశాల చేర్మన్ గా...

భూక్యా రాజ శేఖర్ నాయక్.. వైస్ చేర్మన్ శ్యామల...



తనకల్లు, సెప్టెంబర్ 29 సీమ వార్త న్యూస్... తనకల్లు మండల పరిధిలోని దేవళం తండా పాఠశాల యస్ యం సి చేర్మన్ గా రాజ శేఖర్ నాయక్, వైస్ చేర్మన్ గా శ్యామల ఈ రోజు జరిగిన ఎన్నికల్లో ఎన్నుకోవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేసారు కూటమి ప్రభుత్వం నాయకులు మా పై విశ్వాసం తో మాకు ఇచ్చిన గౌరవ పదవిని మానస, వాచా త్రికర్ణ శుద్ధితో బాధ్యతలు నిర్వర్తించి పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పాటు పడతామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన టీడీపీ సీనియర్ నాయకులు, సేవాకార్యక్రమాల స్ఫూర్తి ప్రదాత, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజులు నాయక్, శివ, సుజాత, త్రివేణి విద్యార్థుల తల్లితండ్రులు, మరియు కూటమి ప్రభత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం



కేజీబీవీలో సైబర్ భద్రత, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై కాకర్ల సరస్వతి ప్రత్యేక క్లాస్

తాడిపత్రి, సెప్టెంబర్ 29 సాయంత్రం: యాడికి మండలం వేములపాడు సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫౌండర్ ఉ చైర్మన్ కాకర్ల సరస్వతి అధ్యక్షత వహించారు. విద్యార్థినులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, సైబర్ భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత, చట్టాలపై కాకర్ల సరస్వతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాకర్ల సరస్వతి మాట్లాడుతూ, బాలికలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని, తమకు అసౌకర్యంగా అనిపించే ఏ విషయాన్నైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చెప్పాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత ఫోటోలు, పాస్ వర్డ్ లు ఇతరులకు ఇవ్వొద్దని హెచ్చరించారు. జాతీయ కరాటే పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. బాలికలకు ఏదైనా ఆపద ఎదురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100, వుమెన్ హెల్ప్ లైన్ 181 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. బాలికలకు చదువుతో పాటు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుత్తా భాస్కర్ నాయుడు, అడ్వకేట్ ఫరీదా, సందీప్, కర్ణ కుమార్, నాగబాబు, కేశవరావు, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం మండలం పరిధిలోని కల్లుమర్రి పంచాయతీ మంగళవారం నిర్వహించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కల్లుమర్రి, ఎస్ఎంసి ఎన్నికలలో చైర్మన్, వైస్ చైర్మన్ ని ఎన్నుకోవడం జరిగింది. కల్లుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చైర్మన్ గా నరసింహమూర్తి, వైస్ చైర్మన్ గా రామాంజమ్మ, ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు చైర్మన్ గా కేపీ నరసన్న, చైర్మన్ గా శైలజ ను ఎన్నుకోవడం జరిగింది. గంతలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు చైర్మన్ గా అనితమ్మ , వైస్ చైర్మన్ గా అన్నపూర్ణ ని ఏకగ్రీవం ఎన్నుకొని జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు , కదిరి నరసింహామూర్తి, పెద్ద మూర్తి, డీలర్ నాగభూషణం, మధుసూదన్, మల్లేశప్ప, (బజ్జి) నరసేగౌడ్ ,వెంకటేశులు ,రామలింగప్ప, రాజగోపాల్, అంజప్ప, రామంజప్ప, రామంజప్ప కృష్ణారెడ్డి, హరి, విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు



అమరాపురం సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం అమరాపురం మండలంలోని 46 ప్రాథమిక,3 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ఎన్నికలను గ్రామాల్లో ప్రశాంతంగా జరగడానికి స్థానిక ఎస్సై వలీ బాషా పర్యవేక్షణ చేశారు. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల యందు చైర్మన్ గా వీరాపురం చన్నప్ప, వైస్ చైర్మన్ గా ఉడుగురు తిప్పమ్మ శ్రీనివాస్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు.అమరాపురం ఉన్నత పాఠశాల యందు కమిటీ చైర్మన్ గా భాగ్యమ్మ, వైస్ చైర్మన్ గా దేవరాజు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రవీంద్ర తెలిపారు. కస్తూరిబా గాంధీ పాఠశాల యందు చైర్మన్ గా నాగరత్నమ్మ, వైస్ చైర్మన్ గా డిఎన్ లిఖిత ఎంపికైనట్లు కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ అనిత తెలిపారు. ఆదర్శ పాఠశాల యందు చైర్మన్ గా దేవగనపల్లి శివకుమార్, వైస్ చైర్మన్ గా ఆలదపల్లి రోజా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రియాంక తెలిపారు. హేమావతి ఉన్నత పాఠశాల యందు చైర్మన్ గా హేమావతి భాగ్యమ్మ సిద్దేశ్వర, వైస్ చైర్మన్ గా గంగమ్మ ఎంపికైనట్లు హెచ్ఎం లీలరాణి తెలిపారు. నాగోనపల్లి ప్రాథమిక పాఠశాల యందు చైర్మన్ గా బిజెపి పిఎన్ రమేష్, వైస్ చైర్మన్ గా సునంద ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కొత్త రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఎంపిక పట్ల నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లకు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్,ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, నాయకులు కేఎన్ఎమ్ శివకుమార్ యాదవ్, మద్దనకుంటరఘు, స్టూడియో హనుమంతు, మండల తెలుగు యువత అధ్యక్షుడు హలుకూరు నాగరాజు,గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, మాజీ టిడిపి హేమావతి పంచాయతీ కన్వీనర్ గోవిందరాజు, నాగోనపల్లి మాజీ డీలర్ సిద్దేశ్వర, ఎస్ ఎంజారప్ప, కే సిద్ధప్ప, వీరలింగప్ప, మాజీ ఎంపీటీసీనారాయణ, యువ నాయకుడు మంజునాథ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదర్శ గురువులకు , మడకశిర మాస్టర్స్ క్రికెట్ టీమ్ కు ఏపీటీఎఫ్ ఆత్మీయ సన్మాన కార్యక్రమం



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులైన నరసింహమూర్తి,కి, సుజాతకి , సబిహా బాను, ఏపీటీఎఫ్కి మడకశిర మండల శాఖ తరపున సన్మాన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగినది, జిల్లా స్థాయిలో రొద్దం టీం తో మడకశిర మాస్టర్స్ టీం ఫైనల్లో గెలుపొందడం జరిగింది. మడకశిర మాస్టర్స్ టీం కు చిరు కానుకతో సన్మానించడం జరిగింది. ఈ రెండు కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శ్రీనివాస భాస్కర్ భాస్కర్ , మండల విద్యాధికారి 2 నరసింహమూర్తి ,స్టేట్ కౌన్సిలర్లు జయరామిరెడ్డి , అంజనమూర్తి , జిల్లకార్యదర్శి లతారామకృష్ణ,పుష్పలత ,ప్రత్యేక ఆహ్వానితులు గవ్వల రామక్రిష్ణ ,రఘునాథరావు , ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు ,బాలరాజు , షేక్షావలి , మోహన్ , మహేష్ ,మురళీధర్ , ఏపీటీఎఫ్ సభ్యులు హరిశ్ రావు,పరందాములు రమేష్,గంగాధరప్ప,బాబు,సురేంద్ర, రంగే నాయక్,మడకశిర మాస్టర్స్ కెప్టెన్ మంజునాథ్,నాగార్జున ,మహేష్,రమేష్,నాగార్జున, శివకుమార్,సాయికుమార్,నరేంద్ర , అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిద్ధార్థ్, రవి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదములు.

జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ గా సుమిత్ర రాయల్

-- వైస్ చైర్మన్ గా రంగనాథ్



సోమందేపల్లి సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మంగళవారం స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యాయులు కమిటీ సభ్యుల ఎన్నిక అనంతరం చైర్మన్ ఎన్నిక నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన జనసేన వీర మహిళ సుమిత్ర గంగాధర్ రాయల్ ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటేష్, నీరుగంటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, మండల జనసేన కన్వీనర్ జబీవుల్లా, కోళ్లప్ప, నాగరాజు,మద్దిలేటి, లవ్లీ సతీష్ తదితరులు నూతన చైర్మన్ కు అభినందనలు తెలిపారు.

గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు



సోమందేపల్లి సెప్టెంబర్ 29 సీమ వార్త సాయంకాలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పందిపర్తి, మాగే చెరువు, మండ్లి, జూలుకుంట, బ్రహ్మసముద్రం సచివాలయ పరిధిలోని గ్రామాల నుండి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారి ఓంకార్ బీపీ, షుగర్, ఎత్తు, బరువు, రక్తహీనత, పిండస్థ పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మరియు గర్భవతులు అతనికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక



మడకశిర సెప్టెంబర్ 29 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని గుడిబండ ఉన్నత పాఠశాల ప్రీమియం స్కూల్లో ఎస్ఎంసి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎలక్షన్లో ప్రధాన ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో చైర్మన్గా జియావుల ,వైస్ చైర్మన్ గా శకుంతలమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మాజీ కమిటీ చైర్మన్ శివ కుమార్ , యూనిట్ ఇన్చార్జి జనార్ధన్ , మైనార్టీ నాయకుడు షాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ రామప్ప ,డీలర్ నాగరాజు, ఈరన్న సుధాకర్, తిప్పే స్వామి, బలరామప్ప, లక్ష్మ బండయ్య, ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881